నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
06.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
3 జూలై 2024
పేజీలు 8

**లై చింగ్-టె**

తైవాన్ నూతన అధ్యక్షుడిగా లై చింగ్ టె మే 20న బాధ్యతలు చేపట్టారు. ఆయన నాలుగేండ్లు ఆ దేశ ఉపాధ్యక్షుడిగా పని చేశారు. ఈయన డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీకి చెందినవారు. లై 40 శాతానికి పైగా ఓట్లతో విజయం సాధించారు. ప్రత్యర్థులైన చైనా అనుకూల ప్రధాన విపక్షమైన కొమింటాంగ్ (కేఎంటీ) 33 శాతం ఓట్లతో ఓడిపోయారు. ఈ పార్టీ వరుసగా మూడోసారి విజయం సాధించింది. గత అధ్యక్షుడు త్సై ఇంగ్-వెన్.

# ఆకాశానికి నుదురు.. ప్రపంచానికి దేవతల తల్లి

డీఎస్సీ ప్రత్యేకం
జనరల్ స్టడీస్



## ఎవరెస్ట్

- ప్రపంచంలో ఎత్తయిన పర్వత శిఖరం
- దీన్ని మొదట టిబెట్-నేపాల్ సరిహద్దులో 'శిఖరం XV(Peak XV)' అని పిలిచేవారు.
- ఇది నేపాల్‌లో ఉంది.
- దీని ఎత్తు- 8848.86 మీ. (29,032 అడుగులు).
- 2020, డిసెంబర్ 8న నేపాల్, చైనా దీని కొత్త ఎత్తును ప్రకటించాయి. దాని ప్రకారం ఎవరెస్ట్ ఎత్తు 0.86 మీ. పెరిగింది.
- ఎవరెస్ట్ ఇప్పటికీ శతాబ్దానికి సుమారు అర మీటర్ ఎత్తు పెరుగుతుంది.
- ఈ మంచు శిఖరం ఆరుగురు వ్యక్తులు నిలబడే సామర్థ్యం ఉంటుంది.
- నేపాల్ ఈ శిఖరం ఎత్తును 1954లో సర్వే ఆఫ్ ఇండియా నిర్ధారించిన 8848 మీ. ఎత్తును ఇప్పటి వరకు పరిగణించేది. కానీ తొలిసారి తన సొంత కొలతను ఉపయోగించి చైనా సహాయంతో ఎత్తు పెరిగినట్లు ప్రకటించింది.
- నేపాల్ ఎవరెస్ట్ ఎత్తు కొలతకు 'బంగారౌ ఖాతం', చైనా 'పసుపు సముద్రం' మట్టాలను తీసుకుని 2020లో త్రికోణమితి సూత్రాలను ఉపయోగించి కొలిచి ప్రకటించాయి.
- 1849, 1850 సంవత్సరాల్లో భారత ప్రభుత్వ 'సర్వేయర్ జనరల్ డిపార్ట్‌మెంట్' 'థియోడొలైట్' పరికరం ద్వారా ఎత్తు కొలిచి 1856లో ఇది ప్రపంచంలోనే ఎత్తయిన పర్వత శిఖరంగా ప్రకటించింది.
- థియోడొలైట్ పరికరం అనేది భూమి కొలతల్లో నిలువు, అడ్డ కోణాలు కొలిచే దూరదర్శినితో కూడిన సాధనం.
- 1830 నుంచి 1843 సంవత్సరాల కాలంలో భారత సర్వేయర్ జనరల్‌గా పని చేసిన 'యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)'కు చెందిన 'కల్నల్ జార్జ్ ఎవరెస్ట్' పేరు మీదుగా ఈ శిఖరానికి పేరు పెట్టారు.
- ఎవరెస్ట్ శిఖరాన్ని టిబెట్‌లో చోమోలుంగ్మా (ప్రపంచానికి దేవతల తల్లి అని అర్థం)
- నేపాల్‌లో సాగరమాత (ఆకాశంలో నుదురు అని అర్థం)
- చైనాలో కోమోలాంగ్మా అని పిలుస్తారు.
- ఎవరెస్ట్ సుమారుగా 50 నుంచి 60 మిలియన్ సంవత్సరాల వయస్సు కలిగినది
- ఎవరెస్ట్‌పై $-20^{0}C$ నుంచి $-350^{0}C$ ఉష్ణోగ్రతలతో పాటు గంటకు 280 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయి.

**నోట్:** భూమిపై ఎత్తయినది అమెరికాలోని హవాయిలో ఉన్న 'మౌనా కీ' పర్వతం. దీని ఎత్తు 10,205 మీ. (33,480 అడుగులు). దీని ఎత్తులో 4205 మీ. (13,796 అడుగులు) మాత్రమే భూమిపై కనిపిస్తుంది. మిగతా 6000 మీ. (19,684 అడుగులు) సముద్రం అడుగున ఉంటుంది.

**రికార్డులు**

1) ఎవరెస్ట్ శిఖరం అధిరోహించడానికి ప్రయత్నించిన తొలి వ్యక్తి- జార్జ్ మల్లోరీ.
- యూకేకు చెందిన మల్లోరీ 1921లో ప్రయత్నించారు.

2) ఎవరెస్ట్‌ను విజయవంతంగా అధిరోహించిన తొలి వ్యక్తులు- ఎడ్మండ్ హిల్లరీ (న్యూజిలాండ్), టెన్జింగ్ నార్గే (నేపాల్)
- వీరు 1953, మే 29న విజయవంతంగా అధిరోహించారు.
- 2008లో ఎడ్మండ్ హిల్లరీ మరణించడంతో నేపాల్ ప్రభుత్వం మే 29ను 'అంతర్జాతీయ ఎవరెస్ట్ దినోత్సవం'గా ప్రకటించింది.

3) ఎవరెస్ట్‌ను అధిరోహించిన తొలి మహిళ- జుంకో తాబి
- జపాన్‌కు చెందిన జుంకో 1975, మే 16న అధిరోహించారు.

4) ఆక్సిజన్ లేకుండా ఎవరెస్ట్ అధిరోహించిన తొలి వ్యక్తులు- రియన్‌హోల్డ్ మెస్నర్, పీటర్ హాబెలర్
- మెస్నర్ ఇటలీకి, హాబెలర్ ఆస్ట్రియాకు చెందిన వారు.
- వీరు 1978, మే 8న అధిరోహించారు

5) ఆక్సిజన్ లేకుండా ఎవరెస్ట్ అధిరోహించిన తొలి వ్యక్తి- మెస్నర్ (1980)

6) ఆక్సిజన్ లేకుండా ఎవరెస్ట్ అధిరోహించిన తొలి మహిళ- లిడియా బ్రాడీ
- న్యూజిలాండ్‌కు చెందిన లిడియా 1988, అక్టోబర్ 14న అధిరోహించారు.

7) ఎవరెస్ట్‌ను రెండు సార్లు అధిరోహించిన తొలి వ్యక్తి- నవాంగ్ గొంబు
- నేపాల్‌కు చెందిన నవాంగ్ టిబెట్‌లో జన్మించారు.
- ఈయన 1963, 1965లో అధిరోహించారు.
- 2011లో డార్జిలింగ్‌లో మరణించారు.

8) ఎవరెస్ట్‌ను రెండు సార్లు అధిరోహించిన తొలి మహిళ- సంతోష్ యాదవ్ (హర్యానా)
- భారత్‌కు చెందిన సంతోష్ 1992, 1993లో అధిరోహించారు.

9) ఎవరెస్ట్‌ను ఒక్కరే తొలిసారిగా అధిరోహించింది- ఫ్రాంజ్ ఒప్పర్గ్
- ఆస్ట్రియాకు చెందిన ఈయన 1970లో ఒక్కడే అధిరోహించాడు.

10) ఎవరెస్ట్‌ను అత్యధిక సార్లు అధిరోహించింది- కామీ రీటా
- నేపాల్‌కు చెందిన షెర్పా అయిన ఈయన 2024 (మే22) నాటికి 30 సార్లు అధిరోహించాడు.

11) ఎవరెస్ట్‌ను అధిరోహించిన తొలి అంధుడు- ఎరిక్ వీహెన్మేయర్
- అమెరికాకు చెందిన ఈయన 2001, మే 25న అధిరోహించారు.

12) అతి చిన్న వయస్సులో ఎవరెస్ట్ అధిరోహించింది- జోర్డాన్ రోమెరో
- అమెరికాకు చెందిన ఈయన 2010, మే 22న అధిరోహించాడు.
- ఇతడు 13 సంవత్సరాల 10 నెలల 10 రోజుల వయస్సులో అధిరోహించాడు.

13) అతి చిన్న వయస్సులో ఎవరెస్ట్‌ను అధిరోహించిన మహిళ- మాలావత్ పూర్ణ
- తెలంగాణలోని పాకాలలో జన్మించిన ఈమె 13 సంవత్సరాల 11 నెలల వయస్సులో అధిరోహించింది.
- ఈమె 2014, మే 25న అధిరోహించింది.
- పూర్ణ 2017, జూలై 27న యూరప్‌లోని ఎత్తయిన శిఖరం ఎల్‌బ్రస్ శిఖరం అధిరోహించిన తర్వాత భారత జాతీయ పతాకం (50 అడుగుల పొడవు) ఎగురవేసి జాతీయ గీతం ఆలపించింది.
- పూర్ణ జీవిత చరిత్రతో 2017లో రాహుల్ బోస్ దర్శకత్వంలో 'పూర్ణ: కరేజ్ హ్యాజ్ నో లిమిట్' అనే హిందీ సినిమా వచ్చింది.
- ప్రపంచంలో ఏడు ఖండాల్లోని ఎత్తయిన పర్వత శిఖరాలను అధిరోహించారు.
- ఈమె మొదట 2014లో ఎవరెస్ట్ శిఖరాన్ని, చివరగా 2022లో ఉత్తర అమెరికాలోని దెనాలి పర్వత శిఖరాన్ని తన తండ్రితో కలిసి అధిరోహించింది.
- 2020లో పూర్ణ ఫోర్బ్స్ ఇండియా స్వీయ నిర్మిత మహిళల జాబితాలో చేరింది.

14) అతిపెద్ద వయస్సులో ఎవరెస్ట్ అధిరోహించింది- యుచిరో మియురా
- జపాన్‌కు చెందిన ఈయన 2013, మే 23న 80 సంవత్సరాల 224 రోజుల వయస్సులో అధిరోహించాడు.

15) అతిపెద్ద వయస్సులో ఎవరెస్ట్‌ను అధిరోహించిన మహిళ- తామే వాటన్ బే
- ఈమె 2012, మే 19న 73 సంవత్సరాల 180 రోజుల వయస్సులో ఎక్కారు.

16) ఎవరెస్ట్‌ను అత్యధిక సార్లు ఎక్కిన మహిళ- లక్పా షెర్పా
- నేపాల్‌కు చెందిన ఈమె మొత్తం 10 సార్లు ఎక్కారు.

17) ఆక్సిజన్ లేకుండా అత్యధిక సార్లు అధిరోహించింది- ఆంగ్ రీటా
- నేపాల్‌కు చెందిన మొత్తం 10 సార్లు అధిరోహించారు.

18) ఐదు రోజుల్లో రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళ- అన్షు జమ్ షెర్పా
- అరుణాచల్‌కు చెందిన అన్షు 2013 మే 13న, మే 21న అధిరోహించింది.
- ఈమె 2021లో పద్మశ్రీ పొందింది.

19) అత్యంత వేగంగా ఎవరెస్ట్‌ను అధిరోహించింది- లక్పా గేలు షెర్పా
- నేపాల్‌కు చెందిన ఈయన 2003, మే 26న 10 గంటల 56 నిమిషాల 46 సెకన్లలో ఎవరెస్ట్‌ను ఎక్కారు.

20) ఎవరెస్ట్ చరిత్రలో ఒక రోజులో అత్యధిక మరణాలు సంభవించిన తేదీ- 2015, ఏప్రిల్ 25
- ఆ రోజు మొత్తం 22 మంది మరణించారు (భూకంపం కారణంగా).

21) మూడు విభిన్న మార్గాల్లో (దక్షిణ, ఉత్తర, ఖాంగ్‌షుంగ్) ఎవరెస్ట్‌ను అధిరోహించింది- ఖుషాంగ్ షెర్పా
- ఈయన భారత్‌కు చెందినవాడు.

22) ఎవరెస్ట్ శిఖరంపై వివాహం చేసుకున్న తొలి జంట- పెమ్ దోర్జీ, మోని మూలెపాటి
- నేపాల్‌కు చెందిన వీరు 2006, మే 30న వివాహం చేసుకున్నారు.

23) ఎవరెస్ట్‌ను అధిరోహించిన తొలి కవలలు- తాషీ మాలిక్, నాంగ్షీ మాలిక్
- భారత్‌కు చెందిన వీరు 2013, మే 19న అధిరోహించారు.

24) కృత్రిమ కాలుతో ఎవరెస్ట్‌ను అధిరోహించిన తొలి మహిళ- అరుణిమా సిన్హా
- ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈమె 2013, మే 21న అధిరోహించింది.
- ఈమె వాలీబాల్ క్రీడాకారిణి.
- ఈమె ఆత్మకథ పేరు 'బార్న్ ఎగైన్ ఆన్ ది మౌంటెయిన్ (Born Again on the Mountain)'. ఈ పుస్తకాన్ని 2014లో ప్రధాని మోదీ ఆవిష్కరించారు.
- ఈమెకు 2015లో పద్మశ్రీ లభించింది.

25) ఒక రోజులో ఎవరెస్ట్‌పైకి అత్యధికంగా వ్యక్తులు అధిరోహించిన తేదీ- 2019, మే 23 (358 మంది)

26) ఒక సీజన్‌లో మూడుసార్లు అధిరోహించిన తొలి మహిళ- పూర్ణిమ శ్రేష్ఠ
- నేపాల్‌కు చెందిన ఈమె ఫొటో జర్నలిస్ట్.
- ఈమె 2024లో కేవలం 13 రోజుల్లో ఈ ఘనత సాధించింది.
- ఈమె 2024 మే 12, 19, 25 తేదీల్లో అధిరోహించింది.
- ఈమె ఎవరెస్ట్ ఎక్కడం ఇది నాలుగో సారి. గతంలో 2018లో ఎక్కారు.

27) తక్కువ రోజుల్లో మూడుసార్లు అధిరోహించింది- దానా ఫింజోక్ షెర్పా
- నేపాల్‌కు చెందిన ఈయన 8 రోజుల 13 గంటల 35 నిమిషాల కాలంలో 3 సార్లు ఎక్కాడు.
- 2024, మే 12, మే 17, మే 20న అధిరోహించి రికార్డ్ సృష్టించాడు.

28) అత్యంత వేగంగా ఎవరెస్ట్‌ను అధిరోహించిన మహిళ- ఫుంజో లామా
- నేపాల్‌కు చెందిన ఈమె 2024, మే 16న 14 గంటల 31 నిమిషాల్లో ఎక్కింది.

29) ఎవరెస్ట్‌ను అత్యధిక సార్లు ఎక్కిన విదేశీయుడు- కెంటన్ కూల్
- బ్రిటన్‌కు చెందిన ఈయన 2024, మే 12న 18వ సారి అధిరోహించాడు.

30) ఎవరెస్ట్ బేస్ క్యాంపును వేగంగా చేరుకున్న కవలలు- ఆర్వీ రతి, ఆరవ్ రతి
- ముంబయికి చెందిన వీరు 2024, ఏప్రిల్ 29న లుక్లా నుంచి ట్రెక్కింగ్ ప్రారంభించి ఎవరెస్ట్ దక్షిణ బేస్ క్యాంప్ అంటే 5364 మీటర్ల ఎత్తుకు 2024, మే 6న చేరుకున్నారు.
- వీరు 6 రోజుల 22 గంటల 18 నిమిషాల్లో ఈ ఘనత సాధించారు.
- అప్పటికి వీరి వయస్సు 7 సంవత్సరాల 8 నెలల 13 రోజులు.

31) ఒక సీజన్‌లో రెండు ఎత్తయిన శిఖరాలను రెండుసార్లు అధిరోహించి చరిత్ర సృష్టించింది- సత్యదీప్ గుప్తా
- భారత్‌కు చెందిన ఈయన 2024, మే 27న 8516 మీటర్ల ఎత్తయిన లోట్సే శిఖరం, అదే రోజు రాత్రికి ఎవరెస్ట్‌ను అధిరోహించాడు.
- 11 గంటల 15 నిమిషాల్లో ఎవరెస్ట్ పర్వతం నుంచి లోట్సే శిఖరం వరకు ప్రయాణించిన తొలి భారతీయుడిగా గుప్తా రికార్డు సృష్టించాడు.
- లోట్సే ప్రపంచంలో నాలుగో ఎత్తయిన శిఖరం.
- ఈయన 2024, మే 21న ఎవరెస్ట్, మే 22న లోట్సే శిఖరాలను ఎక్కాడు.

32) ఎవరెస్ట్‌ను అధిరోహించిన తొలి భారతీయుడు- అవతార్ ఎస్ భీమా
- ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్‌గా పని చేసిన ఈయన పంజాబ్‌కు చెందిన వాడు.
- ఈయన 1965, మే 20న ఎవరెస్ట్‌ను అధిరోహించాడు.
- ఈయన ప్రపంచంలో ఎవరెస్ట్ అధిరోహించిన 16వ వ్యక్తి.

33) ఎవరెస్ట్‌ను అధిరోహించిన తొలి భారతీయ మహిళ- బచేంద్రిపాల్
- ఉత్తరాఖండ్‌కు చెందిన ఈమె 1984, మే 23న అధిరోహించింది.
- ఈమెకు 2019లో పద్మభూషణ్ లభించింది.

34) ఎవరెస్ట్‌ను అధిరోహించిన తొలి తండ్రి, కూతురు- అజీత్ బజాజ్, దియా సుసానా
- వీరు 2018, మే 16న అధిరోహించారు.

35) ఆక్సిజన్ లేకుండా ఎవరెస్ట్‌ను అధిరోహించిన తొలి భారతీయ వ్యక్తి- ఫుదోర్జీ
- ఈయన 1984, మే 9న అధిరోహించాడు.

36) అతిపెద్ద వయస్సులో ఎవరెస్ట్‌ను అధిరోహించిన తొలి భారతీయ వ్యక్తి- సంగీతా సింగ్ బాహల్
- ఈమె 53 సంవత్సరాల వయస్సులో 2018లో ఎవరెస్ట్‌ను ఎక్కింది.

37) ఎవరెస్ట్‌ను అధిరోహించిన తొలి ఐఏఎస్ అధికారి- రవీంద్ర కుమార్
- ఉత్తరప్రదేశ్ క్యాడర్‌కు చెందిన ఈయన 2019, మే 23న ఎవరెస్ట్‌ను ఎక్కాడు.

38) ఎవరెస్ట్‌ను అధిరోహించిన తొలి తెలుగు వ్యక్తి- మస్తాన్ బాబు మల్లి
- నెల్లూరుకు చెందిన ఈయన 2006, మే 21న ఎవరెస్ట్‌ను ఎక్కాడు.

తాన్న రవి
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్
91107 62187

